**నేటి కందం- నేటికి అందం**



కార్గిలునే పరిపంథులు
టార్గెట్టును జేసినపుడు తక్కున వారిన్
భార్గవులై యెదిరించుచు
మార్గణులను జేసినారు మన సైనికులే !!

కార్గిల్"విజయ్ దివస్"లో మన సైనికులను ప్రశంసించిన రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

**చురక**

రాష్ట్రాల విభజనలో
రాసిచ్చిన హామీలు
అటకెక్కి రగులుతున్న
అమల్లేని సునామీలు
కేంద్రమేలా రాజకీయ
కక్షల కార్పణ్య లీల
అందుకొరకే దానిపైన
అసంతృప్తి జనం గోల



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ ఆదివారం 27-7-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:264 పేజీలు:6 వెల: రూ.1/-


# ప్రజాస్వామ్యానికి సిద్ధాంతపరమైన రాజకీయాలే రక్షణ మార్గం -సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, జులై 26: దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగిపోతుండడం ప్రజాస్వామిక విలువలకు ప్రమాదకర పరిణామమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సిద్ధాంతాలను నమ్మిన, విలువలతో కూడిన రాజకీయాలు కొనసాగాలి కానీ ఇప్పుడు వేగంగా 'డెలివరీ' చేసే నేతలను వెతికే 'స్విగ్గీ పాలిటిక్స్' ట్రెండ్ పెరిగిందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదకరమని స్పష్టం చేశారు.

**జైపాల్ రెడ్డి పేరు మీద అవార్డు ప్రదానం**

హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఎఐఈఎంఎ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరుతో నెలకొల్పారు. ఈ అవార్డును ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామికి సీఎం రేవంత్ రెడ్డి అందించారు.

**జైపాల్ రెడ్డి పాత్ర అపూర్వం..**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా మొదలుకుని కేంద్ర మంత్రిగా పలు పదవుల్లో అత్యుత్తమ సేవలందించారు.

సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నేతగా ఆయన్ను దేశ రాజకీయాలు గుర్తించాయి. ఆయన విధాన నిర్ణయాలు, మీడియా స్వేచ్ఛకు అంకితంగా తీసుకొచ్చిన ప్రసార భారత చట్టం ప్రజాస్వామ్యానికి శక్తిని జోడించాయి," అని కొనియాడారు.

**తెలంగాణ సాధనలో కీలక పాత్ర**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్రను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తు చేశారు. "వారి చొరవ లేకపోతే తెలంగాణ సాధన ఈ విధంగా జరిగేది కాదు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించడం లోనూ, కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ బిల్లును ఆమోదించడం లోనూ ఆయన పాత్ర మరువలేనిది," అని అన్నారు.

**సిద్ధాంతపరమైన రాజకీయాల లోపం**

ప్రస్తుతం రాజకీయాల్లో సిద్ధాంతపరమైన నేతలు తగ్గిపోతున్నారని సీఎం అభిప్రాయపడ్డారు. "ఇప్పుడు కార్యకర్తలు తగ్గిపోతూ వాలంటీర్లు పెరుగుతున్నారు. రాజకీయాలన్నవి మేనేజ్‌మెంట్‌గా మారుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే దిశగా తీసుకెళ్తోంది," అని వ్యాఖ్యానించారు.

**విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

సిద్ధాంతాలపై నమ్మకంతో విద్యార్థి నాయకత్వం ఏర్పడాలి అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. "ధన ప్రభావం తగ్గి, విలువలతో కూడిన భిన్నాభిప్రాయాలు ఉన్న రాజకీయ పద్ధతులు స్థిరపడాలి. అప్పుడే ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టుకోగలుగుతాం," అని తెలిపారు.

**జైపాల్, పీవీ స్ఫూర్తితో పరిపాలన**

జైపాల్ రెడ్డి, పీవీ నరసింహారావు వంటి మహానేతల స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొ. పురుశోత్తం రెడ్డి, ఎఐఈఎంఎ చైర్ పర్సన్ డా. యశస్వీ శోభారాణి, వైస్ చాన్సలర్ ప్రొ. ఎల్ఎన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు..



అమరావతి, జులై 26: 34 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా ఉన్న కమలేష్, అరుణ దంపతులు ఏపీ డీజీపీ హరీష్ గుప్తా సమక్షంలో లొంగిపోయారు. వీరు కృష్ణా జిల్లా పోరంకి ప్రాంతానికి చెందిన వారు. కమలేష్ పై ఏపీలో రూ.20లక్షల రివార్డుతో పాటు అరుణపై రూ.5 లక్షల రివార్డు కూడా ఉంది.

ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాల నేపథ్యంలో ఉద్యమానికి స్వస్తి చెప్పి, జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ముందుకొచ్చారు. వీరితో పాటు మరో 13మంది మావోయిస్టులు కూడా డీజీపీ ముందు లొంగిపోయారు. వీరి వద్ద నుండి పోలీసులు భారీ ఆయుధ డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున ఆయుధ, మందు సామాగ్రితో పాటు కీలక సమాచార వ్యవస్థను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరికి తక్షణ సహాయంగా బీజేపీ హరీష్ గుప్తా సుమారు రూ.22 లక్షల నగదు చెక్కుల రూపంలో అందజేశారు.

**నక్సల్స్ కు ఏపీ డీజీపీ హరీష్ గుప్తా అల్టిమేటం..**

ప్రస్తుతం మావోయిస్టులకు ఆదరణ ఎక్కడా లేదని, తక్షణమే ఉద్యమంలో ఉన్న మావోయిస్టులందరూ లొంగిపోవాలని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ గుప్తా సూచించారు. అభివృద్ధి జరగాలంటే హింస ఏమాత్రం ఉండకూడదని, సమాజంలో హింసకు తావు లేదన్నారు. అవుట్ డేటెడ్ సిద్ధాంతాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారందరూ జనజీవన స్రవంతిలో కలవాలని, వారిపై ఉన్న రివార్డుతో పాటు ఇంటి స్థలం ఉపాధి అవకాశాలు తప్పకుండా కల్పిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం: ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది

ద్రాస్, జులై 26: ఉగ్రవాదానికి సపోర్టు ఇస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. కార్గిల్ యుద్ధ సంస్మరణం సందర్భంగా ద్రాస్‌లో జరిగిన విజయ్ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్‌కు సందేశం ఇచ్చామని, అలాగే పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్య అని ఆయన పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి భారత్‌కు తీవ్ర గాయాన్ని ఏర్పర్చిందని, అయితే ఈసారి ఇండియా బాధపడడమే కాదు, ఆ చర్యకు ప్రతీకార చర్యను కూడా చూపించిందన్నారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదన్న సందేశాన్ని ఇచ్చామన్నారు.

కార్గిల్ యుద్ధ వీరులను స్మరించేందుకు మూడు ప్రాజెక్టులను ఆర్మీ చీఫ్ ప్రారంభించారు. అమరులకు నివాళి అర్పించేందుకు ఈ-శ్రద్ధాంజలి పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. 1999 నాటి కార్గిల్ యుద్ధ గాథలు వినేందుకు క్యూఆర్ కోడ్ ఆడియో గేట్‌వేను కూడా ఆయన ప్రారంభించారు. ప్రతి ఏడాది జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను సెలబ్రేట్ చేస్తున్న విషయం తెలిసిందే. కార్గిల్ యుద్ధ వీరుల స్మారకాన్ని విజిట్ చేయకుండానే ప్రజల తమ హీరోలకు ఈ-శ్రద్ధాంజలి ప్రకటించవచ్చు. ప్రజల్లో ఆ నాటి యుద్ధ పరిస్థితులపై చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ-శ్రద్ధాంజలి ప్రారంభించారు.



ఇండస్ వ్యూవ్ పాయింట్ అనే ప్రాజెక్టును కూడా లాంచ్ చేశారు. దీని వల్ల విజిటర్స్ ఎల్వోసీ వద్దకు వెళ్లవచ్చు. బటాలిక్ సెక్టార్‌లోని ఎల్వోసీ ప్రాంతాన్ని ఇండస్ వ్యూవ్‌పాయింట్‌తో చూడవచ్చు. కార్గిల్ యుద్ధ సమయంలో బటాలిక్ ప్రాంతం కీలకంగా నిలిచింది. ఇది సుమారు పది వేల అడుగుల ఎత్తులో ఉంది. కార్గిల్, లేహ్, బల్టిస్తాన్ వ్యూహాత్మక లొకేషన్‌లో ఉంది.

# సిలారపు రాజనర్సింహకు మంత్రి దామోదర్ నివాళులు



మెదక్, జులై 26:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం శాసనసభ్యులుగా, చట్టసభలలో సుదీర్ఘ పోరాటం చేసిన దార్శనికులు సిలారపు రాజనర్సింహ వర్ధంతి సందర్భంగా వారి తనయుడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని వారి నివాసంలో ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజనర్సింహ అందించిన సేవభావాన్ని, రాజకీయ విలువలను, ఆశయాలను, అందోల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం చేసిన కృషిని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్మరించుకున్నారు. అందోల్ నియోజకవర్గం నుండి 1967, 1972, 1978 శాసన సభ్యులు గా హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి చిరస్థాయిగా నిలిచారని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు.

## గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం అశోక్ గజపతి రాజు

పనాజీ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.

వీఎన్ శ్రీధరన్ పిళ్లై స్థానంలో ఆయన ఆ బాధ్యతలను స్వీకరించారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే .. ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో పాటు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ ఉదయం 11.30 నిమిషాలకు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది.

# ఇటలీలో హైవే పై కూలిన విమానం

**-ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరికి గాయాలు**

న్యూ డిల్లీ (బ్రెసికా) జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇటలీలో విమానం ప్రమాదం జరిగింది. హైవేపై అది కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. బ్రెసికా సిటీ సమీపంలో ఈ ఘటన జరిగింది. చిన్న తరహా అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్.. రోడ్డుపై అకస్మాత్తుగా కూలింది. కూలిన తర్వాత భారీగా మంటలు వ్యాపించాయి. బాధితుల్లో 75 ఏళ్ల లాయర్ సెర్గియో రావగ్లియా, 60 ఏళ్ల భాగస్వామి అన్నా మారియా స్టెఫానో ఉన్నారు. బహుశా విమానం కంట్రోల్ తప్పి ఉంటుందని, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేద్దామనుకున్న సమయం లో.. ఆ విమానం నోస్‌డైవ్ చేసినట్లు భావిస్తున్నారు.కిందకు డైవ్ చేస్తున్న సమయంలో ఆ విమానం హైవేను ఢీకొట్టింది. ఫ్రెషియా ఆర్జీ అల్ట్రాలైట్ విమానాని కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు. వింగ్ వెడల్పు 30 ఫీట్లు ఉంటుంది. చాలా వేగంగా ఆ విమానం రోడ్డును ఢీకొన్నట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలుస్తోంది. విమానం పేలిన సమయంలో ఇద్దరు బైకర్లు గాయపడ్డారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.. ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి

రాంచీ, జులై 26: మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. జార్ఖండ్‌లోని గుమ్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. శనివారం ఉదయం గుల్మా జిల్లాలోని ఘాగ్రా అడవుల్లో భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు పక్షాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. దీంతో భద్రతా దళాల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. వారిని సీపీఐ (మావోయిస్టు)కు చీలిక వర్గం జేజేఎంపీకి చెందిన వారిగా గుర్తించారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని ఐజీ మిచెల్ ఎన్ రాజు వెల్లడించారు.

ఈ నెల 16న కూడా జార్ఖండ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. బొకారో జిల్లాలోని గోనియా ప్రాంతంలో ఉన్న బిర్హోర్డెరా అడవుల్లో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్ బలగాలు కూబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులతోపాటు ఓ సీఆర్‌పీఎఫ్ జవాన్ చనిపోయారు.

## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. 20 మందికి అస్వస్థత

నంద్యాల బ్యూరో, జులై 26 : నంద్యాల జిల్లా పాణ్యం మండల పరిధిలో ఉన్న నేరవాడ గురుకుల పాఠశాల లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన చోటుచేసుకుంది. 20మంది విద్యార్థులు రాత్రి నుండి తీవ్ర వాంతులు, విరేచనాలతో అల్లాడుతున్న విద్యార్థులను ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. కొందరు విద్యార్థుల పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. విద్యార్థులను పాణ్యం డీఎస్ హెచ్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు.

విద్యార్థుల ఫుట్ పాయిజన్ ఘటనపై జిల్లా కలెక్టర్ రాజకుమారి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. వెంటనే సంబంధిత అధికారులను హాస్టల్ కు పంపించి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఘటనపై పర్యవేక్షిస్తూ నివేదికను కలెక్టర్ కు ఇస్తున్నట్లు తెలిపారు. ఈఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ప్రభుత్వం
సౌజన్యంతో
**అమరవాది ఫౌండేషన్**
సాహిత్య, సాంస్కృతిక, బాల వికాస సంస్థ, హైదరాబాద్
శ్రీమతి అమరవాది హైమవతీ-డా. ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్ సాహిత్య పురస్కారం
పురస్కార గ్రహీత : శ్రీమతి శీలా సుభద్రాదేవి
డా. ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్-శ్రీమతి హైమవతి బాల సాహిత్య పురస్కారం
పురస్కార గ్రహీత : డా. అమ్మిన శ్రీనివాస రాజు
డా. అమరవాది నీరజ — అంజు — బాలల బొమ్మల కథా పుస్తకం
డా. పత్తిపాక మోహన్ — తెలుగు బాల గీతాల హిందీ అనువాదం — హరే భరే గీత్ అను: డా. షేక్ అబ్దుల్ ఘనీ
శ్రీ గరిపెల్లి అశోక్ — గోటీలాట — బాలల కథా సంపుటి
పుస్తకాల ఆవిష్కరణ - బాలల కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం
27 జూన్, 2025 ఆదివారం, మధ్యాహ్నం గం. 2.30 నుండి 4.30 వరకు
సమావేశ మందిరం, మొదటి అంతస్తు, రవీంద్ర భారతి, హైదరాబాద్
సభాధ్యక్షులు
డా. పత్తిపాక మోహన్
దక్షిణ ప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, విద్యా మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ముఖ్య అతిథి
ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం & అఖిల భారత, జా.సా.ప.
జ్యోతి ప్రకాశనం
శ్రీమతి మాడభూషి లలితా దేవి
అధ్యక్షులు, డా. మాడభూషి రంగాచార్య స్మారక సమితి
అమరవాది ఫౌండేషన్ పక్షాన
డా. అమరవాది నీరజ (అధ్యక్షులు) ● ఎ. సీతారాం (ఉపాధ్యక్షులు) ● చింతకింది మాల్య (ప్రధాన కార్యదర్శి) ● డా. హారిక చెరుకుపల్లి (నిర్వాహక కార్యదర్శి)


# యశోద ఆస్పత్రిలో క్యాన్సర్ల సర్జరీలపై లైవ్ వర్క్ షాప్..



హైదరాబాద్, జులై 26: యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ అండ్ రోబోటిక్ సైన్స్ విభాగం జీఐ-ఫోకస్ పేరుతో రెండు రోజుల జాతీయ కాన్ఫరెన్స్ అండ్ లైవ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. అప్పర్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ (జీఐ) క్యాన్సర్ వరకు, గ్యాస్ట్రోఇంటెస్టినల్ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విదానాలను దేశంలోనే ప్రసిద్ధ జాతీయ సర్జికల్ గ్యాస్ట్రో, సర్జికల్ ఆంకాలజీ అండ్ జనరల్ సర్జరీ రంగాల నుండి 500మందికి పైగా సర్జన్లతో ప్రత్యక్ష లైవ్ వర్క్ షాప్ అండ్ ఇంటరాక్టివ్ శిక్షణా సెషన్స్ నిర్వహించారు.

ఈసందర్భంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్.జి.ఎస్.రావు మాట్లాడుతూ అధునాతన లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జికల్ ఎక్సలెన్స్ ద్వారా మాత్రమే కాకుండా, వైద్య నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే ఇలాంటి వేదికల ద్వారా కూడా రోగికి మెరుగైన ఫలితాలను అందించవచ్చని ఇలాంటి సదస్సులు నిరూపిస్తున్నాయన్నారు. ప్రత్యేక సంరక్షణ అవసరమయ్యే వ్యాధుల పెరుగుదల, సంక్లిష్టతకు ప్రతిస్పందనగా, యశోద హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో బారియాట్రిక్, హెర్నియా, ప్యాంక్రియాస్, రోబోటిక్, లివర్ క్లినిక్‌లతో సహా స్పెషాలిటీ క్లినిక్‌లను ప్రారంభించినట్లు తెలిపారు.

యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్, డా.విజయకుమార్ బడా మాట్లాడుతూ? గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఫోకస్ అనేది జీర్ణశయాంతర ఉదరకోశ క్యాన్సర్ నిర్వహణలో అత్యాధునిక క్లినికల్ ఆవిష్కరణ అన్నారు. ఈ రెండు రోజుల జాతీయ కాన్ఫరెన్స్ అండ్ లైవ్ వర్క్ షాప్ లో గ్యాస్ట్రోఇంటెస్టినల్ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అధునాతన జీర్ణ-ఉదరకోశ్త్ర చికిత్స వ్యూహాలు, మల్టీమోడల్ చికిత్స ప్రణాళికపై నిపుణుల నేతృత్వంలోని లైవ్ సెషన్లు యువ సర్జన్లకు ఒక గొప్ప వేదిక అన్నారు. గ్యాస్ట్రో సర్జరీలు విజయవంతంగా ఎలా నిర్వహించాలో ఈ సదస్సుకు హాజరైన యువ సర్జన్లకు (ప్రత్యక్ష ) లైవ్ సర్జికల్ వర్క్ షాప్ ద్వారా వివరించారు.

# కోమట్లగూడెం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ

కారేపల్లి, జూలై 26 : కారేపల్లి మండలంలో కోమట్లగూడెం హైస్కూల్ లో శనివారం మధ్యాహ్నభోజనాన్ని ఎంపీడీఓ మల్లెల రవీంద్రప్రసాద్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన మెనూ, బియ్యం, కూరగాయలను ఆయన పరిశీలించారు. నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లోనే మధ్యాహ్న భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, హెచ్ఎం శారద, శ్రీనివాస్, సీఆర్‌పీ పరమేశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి.. కేటీఆర్ సూచన

హైదరాబాద్, జులై 26: కేసీఆర్ హయాంలో సంక్షేమంలో స్వర్ణయుగంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 73 వేల కోట్లు రైతుబంధు రూపంలో అన్నదాతలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రతి యూనివర్సిటీలో విద్యార్థులు పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ విద్యార్థుల పోరాట ప్రతిమను దేశం గుర్తించిందని తెలిపారు. తెలంగాణ కోసం ఎంతో మంది అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలు కదం తొక్కాయని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో మోదీ సర్కార్ మనల్ని ఎంతో ఇబ్బంది పెట్టిందని కేటీఆర్ అన్నారు. ఎవరి కోసం ఎదురుచూడకుండా అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపామని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు తిరుగులేకుండా పోయిందని చెప్పారు. అప్పుడు తెలంగాణకు కేంద్రంలోని మోదీ సర్కార్ సహకరించలేదని తెలిపారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని కేసీఆర్ ఎదురుచూడలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 12వ స్థానంలో ఉన్న తెలంగాణను వ్యవసాయంలో అగ్రగామిగా నిలబెట్టామని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. రాష్ట్రంలో జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం**

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు అని కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలో హిమాలయాలంత ఎత్తుకు తెలంగాణను కేసీఆర్ తీసుకెళ్లారని పేర్కొన్నారు. నాలుగేళ్లలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు, వేల గ్రామాలకు తాగునీరు అందించామని చెప్పారు. కాళేశ్వరం నుంచి రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసేలా ఏర్పాటు చేశామని వివరించారు. చివరి ఆయకట్టు వరకు నీళ్లిచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో ఒక్కో ప్రాజెక్టు 40 ఏళ్లు కట్టారని తెలిపారు. కానీ ఈ ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్, బీజేపీలు తప్పుడు ప్రచారం చేశాయని మండిపడ్డారు. 80వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుందని.. అసెంబ్లీలో నిలదీయడంతో కాంగ్రెస్, బీజేపీ మాట మార్చాయని తెలిపారు.

మేడిగడ్డ బరాజ్‌పై కూడా కాంగ్రెస్ వాళ్లు కుట్రలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు. దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ అంటే.. దుడ్డెను కట్టేయమన్నట్లు బీజేపీ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎక్స్‌పాన్షన్ జాయింట్ల దగ్గర వెడల్పయితే కూలిందని ప్రచారం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ బరాజ్‌లోని 85 పిల్లర్లలో రెండు కొంచెం కుంగితే కూలిందని ప్రచారం చేశారని విమర్శించారు. శతాబ్దాలుగా ఎప్పుడు రానంత వరద వచ్చినా మేడిగడ్డకు ఏం కాలేదని గుర్తుచేశారు. కానీ కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని సీఎం రేవంత్ రెడ్డి రోజూ మాట్లాడతారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కట్టినోళ్లను ఉరితీయాలని అంటున్నారని మండిపడ్డారు. మీలెక్క 40 ఏళ్ల కట్టనందుకు ఉరితీయాలా అని ప్రశ్నించారు. మీలెక్క రైతులకు నీళు ఇవ్వనందుకు ఉరితీయాలా అని నిలదీశారు. ఫ్లోరోసిస్ వ్యాధితో నల్గొండలో పిల్లలు పుట్టకుండా చంపేసినందుకు కాంగ్రెస్ వాళ్లను ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. దశాబ్దాలుగా ప్రాజెక్టులను పడావు పెట్టినందుకు కాంగ్రెస్ నేతల్ని ఉరితీయాలని అన్నారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

## - రవి నాయక్

నల్గొండ, జులై 26:డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి నాయక్, మల్లం మహేశ్ అన్నారు. గంజాయి, ఇతర డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్‌లను అరికట్టాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మునుగోడు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సత్య ఫంక్షన్ హాల్ లో కట్ట లింగస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వాగత సభలో వారు మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నట్లు తెలిపారు. రోజురోజుకు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకుని అనేక కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తెలిపారు. యువత ఎక్కువగా వీటికి బానిసలుగా మారుతున్నారు. కావున ప్రభుత్వాలు వీటిని పూర్తిగా అరికట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ మనిషిని విచక్షణ కోల్పోయేలా చేస్తుందని, ఆ మైకంలో అనేక నేరాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు దారి పట్టకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, వడ్డగాని మహేశ్, గుండాల నరేశ్, రాజేశ్, చంద్రశేఖర్, గోపి, నాయకులు బొడ్డుపల్లి నరేశ్, పంది నరేశ్, యాట శ్రీకాంత్, పగిళ్ల సాయి తేజ, చరణ్, ప్రభాస్ పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేకూరేలా చూడాలి : ఎస్పీ రోహిత్ రాజు



ఖమ్మం, జులై 26: వివిధ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరేలా సిబ్బంది విధులు నిర్వర్తించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను గమనించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. అలాగే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

# సైనికులే కాదు..ఈ దేశపు ప్రతి పౌరుడు దేశాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉండాలి

**-బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుపిలుపు**

**-కార్గిల్ విజయ దివస్‌ను పురస్కరించుకుని బిజెపి ఆద్వర్యంలో భారీ ర్యాలి**

**-భారత మాజీ ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం**



జడ్చర్ల జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని జడ్చర్ల నియోజక వర్గంలోని రాజాపూర్ మండలంలో బిజెవైఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలి లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. అనంతరం భారత మాజీ ఆర్మీ జవాన్లను సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన భారత వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సేవలో, రక్షణ కోసం సేవలందించిన మాజీ ఆర్మీ జవాన్లను సత్కరించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, జిల్లా అధ్యక్షులు అలాగే ప్రతి బిజెవైఎం కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లోరామచంద్ర రావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం వీరోచితంగా పోరాడి, తమ పరాక్రమంతో పాకిస్తాన్ కు ముచ్చెమటలు పట్టించి, కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం సాధించేందుకు వీరమరణం పొందిన అమరవీర జవాన్లకు మా ఘన నివాళులు అర్పించారు. 1999లో కార్గిల్ ప్రాంతం నుంచి పాకిస్తాన్ ఉగ్రవాదులు మరియు చొరబాటుదారులు భారతదేశంలోకి ప్రవేశించే ప్రయత్నం చేశారు. ఇది భారతదేశంపై పాకిస్తాన్ చేసిన ఘోరమైన కుట్ర. ఈ దాడిని భారత సైన్యం ధైర్యంగా ఎదుర్కొంది. అప్పటి ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో భారత సైన్యం ఓ మహత్తర విజయాన్ని సాధించింది. శత్రువులను తిప్పికొట్టి, కార్గిల్ లోని భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ యుద్ధంలో మన సైనికులు ప్రాణత్యాగాలు చేశారు. వారి ధైర్యం, వీరత్వం ఎప్పటికీ మరువలేనివి. ఈ రోజు దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మరియు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మళ్లీ ఒకసారి భారత వీరజవాన్ల త్యాగాలను గుర్తుచేసుకుంటున్నాం. ఈ వేళ, చిన్నపిల్లలు కూడా పాల్గొంటూ దేశభక్తిని వ్యక్తపరుస్తున్నారు. భారత సైన్యం చేసిన త్యాగానికి గుర్తుగా, మనం జరుపుకుంటున్న కార్గిల్ విజయ దినోత్సవం భారత సైనిక వీరత్వానికి నిదర్శనం. ఇటీవల జరిగిన సర్జికల్ స్ట్రైక్‌లు, వైమానిక దాడులు, ఇతర ఆపరేషన్‌లు ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికే. పాకిస్తాన్ మళ్లీ మామూలుగా దాడి చేయగలిగే స్థితిలో లేదు. కానీ పరోక్షంగా ఉగ్రవాదుల ద్వారా భారత్‌పై దాడులు చేస్తున్నాయి. కానీ ఈ దేశం ఇప్పుడు మారిపోయింది. సైనికులే కాదు..ఈ దేశపు ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు దేశాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్గిల్ విజయ దినోత్సవం మన యువతలో ఉత్సాహాన్ని, జాతీయతను పెంపొందించే అవకాశంగా ఉండాలన్నారు.

# నీళ్ల కోసం మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం..

**-బనకచర్ల ప్రాజెక్టుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి కి హరీశ్‌రావు వార్నింగ్**

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )గోదావరిలో తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై మండిపడ్డ సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కౌశిక్ రెడ్డి రూపంలో కల్వకుంట్ల కుటుంబానికి కొత్త కుక్క దొరికిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి కుక్కతో ఎట్లపడితే అట్లా మొరిగిస్తునారుకేసీఆర్ ఇంట్లో పడుకొని కొన్ని కుక్కలను పంపిస్తుండు ఎమ్మెల్యే అయి మతి భ్రమించి ఏమి మాట్లాడుతుండో అర్థం కాట్లేదునోరు అదుపులో పెట్టుకోక పోతే సన్నబియ్యం తింటున్న ప్రజలు బట్టలూడదీసి కొడతారు,రేవంత్ రెడ్డి గురించి మాట్లాడితే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు బట్టలూడదీసి ఉరికిచ్చి కొడతారని హెచ్చరించారు.తెలంగాణ యువత ఏకమై నీ లాంటి బిచ్చపు కొడుకులను ఉరికిచ్చి కొడతాంబయట తిరిగితే మా ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతారుముఖ్య మంత్రి ,మంత్రులు ఆపినా ప్రజలు ఆగరుస్పెషల్ హాకర్స్ ను పెట్టి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు అంటుండు16మంది నిరుజువు చేస్తా అంటుండురుజువు చెయ్ కేటిఆర్ బయట పెడతాడో ఎవరు బయట పడతాడో తెలుస్తదినీ లాంటి సన్నాసుల గురించి హ్యాకింగ్ చేస్తామామీకే గతి లేదు మీ ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ మాకేం పట్టిందిహాకర్స్ ను పెట్టి దుకాణం పెట్టింది మీ నీకు బిస్కెట్స్ వేస్తున్న అన్న కేటిఆర్ దికౌశిక్ రెడ్డి బతుకేందో తెలంగాణ ప్రజలకు తెలుసుకాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ,మంత్రులు ఏ విధంగా పని చేస్తున్నారో అందరికి తెలుసు18గంటలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# 29న కాశీ విశ్వేశ్వర నామావళి గ్రంధావిష్కరణ

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రముఖ సంఘ సేవకురాలు రచయిత్రి కె హెచ్ ఎస్ జగదంబరచించిన కాశీ విశ్వేశ్వర నామావళి గ్రంధావిష్కరణక?ర్యక్రమం ఈనెల 29న మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని రామ్ నగర్ గుండు లోగల పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ మానస ఆస్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్రారావు ఒక ప్రకటనలో తెలిపారు. లయన్ డాక్టర్ బండారు సుజాత రాజశేఖర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి విధుషిమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరిస్తారు. లయన్ డాక్టర్ పేకేటి గీత శివరాం, ఇన్సూరెన్స్ వృత్తి నిపుణుల సూరి సీతారాం అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు సభకు అందరూ ఆహ్వానితులే.

# క్యాంటీన్ టెండర్ రద్దుకై బిజెపి డిమాండ్

యాదగిరిగుట్ట జులై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో ఆహ్వానించిన షావు టెండర్లను రద్దు చేయాలని పట్టణ బిజెపి డిమాండ్ చేసింది. ఈ మేరకు వినతి పత్రాన్ని దేవస్థానం భాస్కర్ శర్మకు సమర్పించినట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు మీడియాకు తెలిపారు. దేవస్థానం కాంగ్రెస్ రాజకీయ వేదిక కాదని అన్నారు. ఇటీవల శ్రీ సత్యానారాయణ స్వామి ప్రతిమల విషయంలో ఆహ్వానించిన టెండర్లలో గోల్ మాల్ జరిగిందని, తేదీ ,సమయం లేకుండా ఆహ్వానించి తిరిగి టెండర్ ను రద్దు చేశారని గుర్తు చేశారు. సంబంధిత విభాగం అధికారులపై చర్య తీసుకోవాలని తాము కోరి నెలలు గడుస్తున్నా కూడా దేవస్థానం ఏ చర్యలు తీసుకోలేదన్నారు. దేవస్థానం కొండపైన పి ఆర్ ఓ వ్యవస్థను కూడా రద్దు చేయాలని, ఇది దర్శనాల దందాగ మారిపోయిందని కర్రె ప్రవీణ్ ఆరోపించారు .సుదూర ప్రాంతాల నుండి ప్రతినిత్యం భక్తులు యాదగిరి గుట్టకు వస్తుంటారని, దర్శనార్థం కొండపైకి వెళ్లే భక్తుల ద్విచక్ర వాహనాలను అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. అనుబంధ ఆలయమైన పాత గుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికలు రచించి అమలు చేయాలని, భక్తుల సౌకర్యార్థం అక్కడ మౌలిక వసతులు కల్పించాలని, వసతి గృహాలు నిర్మించాలని కోరారు.

# చాన్నాళ్ల తర్వాత ఢిల్లీలో మెరుగుపడిన వాయు నాణ్యత

న్యూఢిల్లీ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వాతావరణంలో మార్పులు.. ఢిల్లీకి ఊరటను తీసుకొచ్చాయి. చాన్నాళ్ల తర్వాత ఢిల్లీలో వాయు నాణ్యత మెరుగుపడింది. ఈ ఏడాది జూలైలో దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇంప్రూవ్ అయ్యింది. వాయు నాణ్యత సంతృప్తికర కేటగిరీలో నమోదు అయ్యింది. ఢిల్లీలో ఈ కేటగిరీలో ఎయిర్ క్వాలిటీ చూపించడం చాలా అరుదైన విషయం. జూలై 23వ తేదీన సిటీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) కేవలం 67గా నమోదు అయ్యింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం 67 ఏక్యూఐ అనేది సంతృప్తికరమైంది.సాధారణంగా ఢిల్లీలో వాయు కాలుష్యం ఎక్కువ. ఫ్యాక్టరీలు, వాహనాలు, పంట కాలుష్యంతో ఢిల్లీ ఎప్పుడూ సతమతం అవుతుంది. ప్రస్తుతం అక్కడ అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాటు గాలి కదలికల్లోనూ మార్పు వచ్చింది. దీని వల్ల ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలులు వీస్తున్నాయి.అయితే జూలై 25వ తేదీన మళ్లీ ఎయిర్ క్వాలిటీ మాడరేట్ స్థాయిలో చూపించింది. కానీ రెండుమూడు రోజుల పాటు ఆకాశంలో కాలుష్యం తగ్గడం శుభపరిణామంగా భావిస్తున్నారు. క్లీన్ ఎయిర్‌ను పాజిటివ్ సంకేతంగా చూస్తున్నారు. పర్యావరణ, రెగ్యులేటరీ పరిణామాలు.. అర్బన్ ఎయిర్ క్వాలిటీని పెంచినట్లు అధికారులు చెబుతున్నారు.సీపీసీబీ డేటా ప్రకారం ఢిల్లీలో జూలై 23వ తేదీన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 67గా ఉంది. జూలైలో ఇదే క్లీనెస్ట్ డేగా రికార్డు అయ్యింది. 51 నుంచి 100 మధ్యలో ఏక్యూఐ లెవల్స్ ఉంటే దీన్ని సంతృప్తికరంగా పేర్కొంటున్నారు. దీని వల్ల వాయు సంబంధిత రుగ్మతలు ఉండవని, సాధారణ ప్రజల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని భావిస్తారు.జూలై 22వ తేదీన ఢిల్లీలో వాయు నాణ్యత 103గా ఉంది. ఇది మోడరేట్ క్యాటగిరీలోకి వస్తుంది. జూలై 24వ తేదీన ఏక్యూఐ .. సంతృప్తికరంగా ఉంది. ఆ రోజు మొత్తం సాటిస్‌ఫాక్టరీ రేంజ్‌లో ఉంది. ఉదయం 9 నుంచి రాత్రి ఏడు వరకు ఏక్యూఐ 76 నుంచి 92 మధ్య ఉంది. ఇక జూలై 25వ తేదీన ఏక్యూఏ.. 128 నుంచి 136 మధ్య రికార్డు అయింది. దీన్ని మాడరేట్ కేటగిరీగా భావిస్తారు.

# హరీష్ రావుకు మెంటల్ ఎక్కినట్టు ఉంది

**-మాట్లాడానికి ఏం లేక హరీష్ రావు అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు**

**-తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డ ఏఐసిసి సెక్రటరీ సంపత్**





హ్యైర్కబద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హరీష్ రావుకు మెంటల్ ఎక్కినట్టు ఉందని,మాట్లాడానికి ఏం లేక హరీష్ రావు అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు ఏఐసిసి సెక్రటరీ సంపత్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం అవసరం ఉన్న ప్రతి చోటా విడుతల వారీగా నీళు విడుదల చేస్తుంది అది నిరంతరం చేసే ప్రక్రియ....హరీష్ రావు ముందే ఓవర్ యాక్షన్ చేస్తూ నీళ్లు విడుస్తారా లేదా? నేను వెళ్లి విడుదల చేస్తా అని అంటాడు ప్రభుత్వం విడుదల చేయగానే నేను చెప్పిన కాబట్టి నీళ్లు విడుదల చేశారు అంటాడు ఆగస్టు 15 కు గాంధీ భవన్లో జెండా ఆవిష్కరణ చేస్తారా చెయ్యరా మహేష్ కుమార్ గౌడ్ అంటాడు.....ఇక్కడ ఆగస్టు 15 కి జనవరి 26 జెండా ఆవిష్కరణ చేస్తాం ఇక్కడ జెండా ఆవిష్కరణ చేయగానే నేను అన్నాను కాబట్టి చేశారు అంటాడని అన్నారు.హరీష్ రావుకేటీఆర్ కి దళితుల పక్షాన విజ్ఞప్తి దళితులను వాడుకొని రాజకీయం చేయకు10 ఏళ్లు అధికారంలో ఉండి ఉద్యమంలో దళితుల పాత్ర కీలకందళితులను వాడుకొని అధికారంలో వచ్చిన మీరు దళితులను మోసం చేశారు10 ఏళు దళితుల పట్ల మీ వైఖరి,ఈ 2ఏళ్ల వైఖరి పై చర్చకు సిద్ధమా?దళిత ముఖ్యమంత్రి అన్న దగ్గరి నుండి ఉపముఖ్యమంత్రి రాజయ్య ను బర్తరఫ్ చేశాందళితుల భూములు,నేరెళ్ళ ఘటనలో దళితులపై థర్డ్ డిగ్రి ప్రయోగించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదిఅనేక మంది దళిత యువతి, యువకులను పొట్ట పెట్టుకున్న రోజులు ప్రజలు మరిచిపోలేదన్నారు. దళిత వక్షపాతి అయినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ముఖ్యమంత్రిని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు....జాగ్రతచెప్పిన మాటకి కట్టుబడి వర్గీకరణ చేసింది మా ప్రభుత్వం గతంలో ఒక్కరూ కూడ దళితులు క్యాబినెట్ లో లేరు .... ఇప్పుడు 4 మంత్రులు ఉన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన చరిత్ర మీది.....30 వేల కోట్ల రూపాయలు కేటాయించిన చరిత్ర మాదిఅన్ని రంగాల్లో దళితులు అభివృద్ధి చెందుతున్నారు అన్న కుళ్ళుతో ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగ పరి రక్షకుడు రేవంత్ రెడ్డి ఖిత పరి రక్షకుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పై అడ్డగోలుగా మాట్లాడితే దళిత సమాజం ఊరుకోరాణి హెచ్చరిన్నరు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముద్దపప్పు,ముద్దపప్పు సప్పగా ఉంటది మెత్తగా ఉంటది,కదలడు మెదలడు,రామచంద్ర రావు మంచోడు సౌమ్యుడు అని అన్నారు.

# రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు

**- మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి– బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

**మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి– బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో ఘోర ప్రమాదం ..

**-ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి**



రంగారెడ్డి జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీ కొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి.

ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టం మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాధేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బీసీ జపం చేస్తున్న హిందూ వ్యతిరేకి రాహుల్ గాంధీ, ఓబీసీ వ్యతిరేకి రేవంత్ రెడ్డి

## -దేశ విభజన కోసం, మరొకరు హిందూ విభజన కోసం కుట్రలు
## -మతం,కులం, పేరు మార్చుకున్న కలియుగ మారీచులు నెహ్రూ కుటుంబం
## – మాజీ ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హిందూ వ్యతిరేకుడైన రాహుల్ గాంధీ, ఓబీసీ వ్యతిరేకుడైన రేవంత్ రెడ్డి ఇద్దరూ కలసి, బీసీ జపం చేస్తూనే, ఒకరు దేశ విభజన కోసం, మరొకరు హిందూ విభజన కోసం కుట్ర పన్నుతున్నారని మాజీ ఎంపీ



డా.బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. శనివారం బిజెపిఉ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూగతంలో యూపీఏ హయాంలో కులగణన చేయలేదు. బీసీలకు అన్యాయం చేశాం, ద్రోహం చేశాం. చేసిన సోషియో ఎకనామిక్ కాస్ట్ సెన్సస్ బహిర్గతం చేయలేదు. ఆ తప్పంతా తనదేనని నిన్న ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రకటన చేశారు. అదే విధంగా, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.. పేరుకు తెలంగాణ ముఖ్యమంత్రి అయినా, ఉండేది ఎక్కువగా ఢిల్లీలోనే. రేవంత్ రెడ్డి గారికి "ఢిల్లీ కీ హవా ? మోదీ కా దవా బహుత్ అచ్ఛా లగ్తా హై." అందుకే ఆయన తరచూ ఢిల్లీలో కూర్చుంటారు. మోదీ గారు లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అందుకే అంటారు.. "ఊజీశ్రీట ఎనినీలిశ్రీవటణవ తిబ ఎనీతీవ టజీనిణవతీనీబీబ బిష్తజీని నినీ ఎనినీలిశ్రీవటణవ."బీసీలు, ఓసీలు, ఎస్సీలు, ఎస్టీలు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ జీవోల ద్వారానే లీగల్‌గా గుర్తింపు పొందినవారు. ఈ విషయం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. ఎవ్వరూ పుట్టగానే "నేను బీసీ", "నేను ఓసీ", "నేను ఎస్సీ" అనే సర్టిఫికెట్‌తో తల్లి గర్భం నుంచి రావడం లేదు. కేటగరైజేషన్ అన్నది ప్రభుత్వ జీవోల ద్వారానే ఏర్పడింది. నెహ్రూ కుటుంబం.. దేశం మారినవారు, మతం మార్చుకున్నారు, కులం మార్చుకున్నారు, పేరు మార్చుకున్నారు. ఇన్ని మార్పులు చేసిన కలియుగ మారీచులు.. నెహ్రూ కుటుంబం. నెహ్రూ గారి పూర్వీకులు భారతదేశానికి చెందినవారుకాదు. వారు పర్షియన్ దేశస్తులు. అనంతరం భారతదేశానికి వచ్చి స్థిరపడ్డారు. "నెహ్రూ" అనే పేరు పార్సీలో ఉంది. ఆ పేరు హిందూ మతంలో, బ్రాహ్మణుల్లో, హిందువుల్లో ఎవరికీ లేదు. కాశ్మీర్ లోయ, ఘాట్, జమ్మూ కాశ్మీర్, మొత్తం దేశంలో "నెహ్రూ" అనే సర్‌నేమ్ ఒక్క నెహ్రూ కుటుంబానికే ఉంది. ఈ పేరు ఖచ్చితంగా తన మూలాలను గుర్తుపెట్టుకోవడానికి మోతీలాల్ గారి తండ్రి భారతదేశంలో స్థిరపడినప్పుడు పెట్టుకున్నదే నెహ్రూ. ఈ విధంగా దేశం, మతం, కులం మార్చుకున్న నెహ్రూ కుటుంబం గురించి ప్రజలు తెలుసుకోవాలి. మొత్తానికి రాహుల్ గాంధీ కుటుంబానికి.. అసలు గాంధీకి ఏం సంబంధం..? నెహ్రూకు ఆ గాంధీ వంశంతో ఎలాంటి రక్త సంబంధాలు లేవు. ఇలా రాష్ట్రానికి సంబంధం లేదు, కులానికి సంబంధం లేదు, మతానికి సంబంధం లేదు. మరి మీరు పేరు ఎలా కబ్జా చేస్తారు? నెహ్రూ అనే పేరుని ఎవ్వరూ పట్టించుకోరు. ఇవాళ కాకపోయినా రేపు తెలిసిపోతుంది.. అది పర్షియన్ పేరు అని. రాహుల్ ముత్తాతలకు సంబంధించి ఎన్నో రహస్యాలు బయటపడతాయి. అందుకే రాహుల్ గాంధీ అనే పేరును కబ్జా చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి పేరు ఎత్తే ముందు ఇవన్నీ గుర్తించుకోవాలని రాహుల్, రేవంత్ కు హెచ్చరిస్తున్నాం. యూపీఏ హయాంలో కులగణన చేయకపోవడం తనదే తప్పు అని రాహుల్ గాంధీ అంటున్నారు. రాహుల్ ..మీరు ఆ సమయంలో ప్రైమ్ మినిస్టర్ అయ్యారా? క్యాబినెట్ మినిస్టర్ గా అయినా ఉన్నారా? హోం మినిస్టర్ గా అయినా ఉన్నారా? మెడికల్ భాషలో ఓ పదం ఉంది. డెల్యూషన్స్ ఆఫ్ గ్రాండ్యూర్. అలాగే రాహుల్ గాంధీ ఏదైనా చక్రవర్తి అని అనుకుంటున్నారా లేక అక్బర్ బాద్షా అని భావిస్తున్నారా మీరు ఒక ఎంపీ మాత్రమే. ఈ రోజు యూపీఏ టైంలోనే కాదు, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే నెహ్రూ కుటుంబం పూర్తిగా బీసీ ద్రోహులే. రాహుల్ గాంధీ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ అలియాస్ గాంధీ, ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలంటూ సిఫారసు చేసిన కాకా కలేల్కర్ కమిషన్‌ను 1955లో బుట్టదాఖలు చేశారు. అప్పుడు కుల ఆధారిత రిజర్వేషన్లు గిట్టవని నెహ్రూ గారు ఒక లేఖలో రాశారు. రాహుల్ గాంధీ గారు ఒకసారి చరిత్ర పుస్తకాలు చదివితే తెలుస్తుంది. 1955 నుండి 1979 వరకు రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరా గాంధీ గారు బీసీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. కనీసం ఒక్క కమిషన్ అయినా వేయలేదు. ఇది వాస్తవం కాదా జవాబు చెప్పాలని డిమాండ్ చేసారు.. 1980 నుంచి 1989 వరకు ఇందిరా గాంధీ మరియు రాజీవ్ గాంధీ గారు.. ఇద్దరూ ప్రధానమంత్రులుగా ఉన్నా, మండల్ నివేదికను బుట్టదాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయాక వీపీ సింగ్ గారు 1990లో మండల్ రిజర్వేషన్ అమలు చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన "ఇందిరాసా" అనే ఎన్జీఓ సుప్రీంకోర్టులో కేసు వేసింది. వీపీ సింగ్ గారు 27% ఓబీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టినప్పుడు రాజీవ్ గాంధీ గారు... ఈ రిజర్వేషన్లు భారత దేశాన్ని విభజిస్తాయి. ఐ యామ్ డెడ్ అగెయినెస్ట్ రిజర్వేషన్ ఫర్ ఓబీసీస్ అంటూ పార్లమెంట్‌లో ప్రకటించారు. ఓబీసీ రిజర్వేషన్‌లో ఎకనామిక్ క్రైటీరియా, క్రీమీ లేయర్ అనే కాన్సెప్ట్ తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? ఎవ్వరికీ లేని ఈ నిబంధనలు తీసుకువచ్చింది కాంగ్రెస్సే. ఓబీసీలకు 27% రిజర్వేషన్ అమలు చేయాలనీ, నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పుడు? రాజ్యాంగ హోదా ఇవ్వకుండా 23 సంవత్సరాలు ఆలస్యం చేసింది ఎవరు? బీసీల ప్రగతికి, రిజర్వేషన్ అమలుకు అడ్డువద్దది కాంగ్రెస్ పార్టీ కాదా?2018లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మోదీ గారు సాక్షాత్తూ మొదటి బీసీ ప్రధాన మంత్రి అయిన తరువాత, నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్‌కు రాజ్యాంగ హోదా కల్పించారు. బిజెపి బీసీని ప్రధానమంత్రిని చేసింది. అంతేకాదు మోదీ ప్రభుత్వంలో 29% బీసీలను మంత్రులుగా, 61% ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పార్టీలో ప్రాధాన్యత కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదే. సద్దాం హుసేన్ కొడుకు ఉదయ్ హుసేన్ ఎలా పాలించాడో, అట్లానే యూపీఏ హయాంలో రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని నడిపించారు. పేరుకు యూపీఏ, కానీ నడిపింది రాహుల్ గాంధీ. పాపం మన్మోహన్ సింగ్ గారు మౌన సింగ్ అయ్యా రు. 2011లో సోషియో ఎకనామిక్ కాస్ సెన్సస్ చేశారు. కానీ కాంగ్రెస్ దాన్ని బహిర్గతం చేయలేదు, ఉపయోగించలేదు. బీసీలకు ద్రోహం చేశారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి దాదాపు 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పాలించింది. ఒక్కసారైనా బీసీని ముఖ్యమంత్రి చేయలేదు. ఎందుకని?రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే... వెంటనే ఒక బీసీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటించాలని డిమాండ్ చేసారు..ఒక నిజమైన కాంగ్రెస్ కార్యకర్త అయిన మహేష్ గౌడ్ గారిని లేదా పొన్నం ప్రభాకర్ గారిని ముఖ్యమంత్రిగా చేయండి. అప్పుడే మీ చిత్తశుద్ధిని నిరూపించుకోగలుగుతారు. లేకపోతే, బీసీ ముఖ్యమంత్రి కోసం యావత్ తెలంగాణలో బిజెపి పార్టీ తరపున ఉద్యమిస్తా మన్నారు..తెలంగాణ ముఖ్యమంత్రి, అపర చాణక్యుడు రేవంత్ రెడ్డి గారికి ప్రపంచ రాజకీయాలలో ఆస్కార్ అవార్డు పొందిన తొలి పొలిటీషియన్‌గా రేవంత్ గారికి మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయకపోతే, మీ ఆస్కార్ అవార్డు భాస్కర్ అవార్డవుతుందని హెచ్చరిస్తున్నాను. సోనియా గాంధీ గారు .. తాను మీ మీటింగ్‌కు రాలేకపోతున్నాను. పని ఒత్తిడి వల్ల చింతిస్తున్నాను అని రేవంత్ ప్రభుత్వానికి లేఖ రాశారు. దాన్ని రేవంత్ గారు లైఫ్‌టైమ్ అచీవ్మెంట్ అవార్డుగా భావించారు. అనేక బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ వాదులం మేం. తెలంగాణ రక్తాన్ని, పోరుషాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టి, ఒక లెటర్‌కు ఉబ్బితబ్బిబ్బిపోయి, దాన్ని లైఫ్‌టైమ్ అచీవ్మెంట్ అవార్డుగా రేవంత్ రెడ్డి భావిస్తున్నారంటే బాధాకరం. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% ఓబీసీ రిజర్వేషన్ ఇచ్చి తీరాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాం. నల్గొండ (ఉమ్మడి జిల్లా)లో ఇప్పటివరకు ఒక్క బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కూడా మంత్రి కాలేదు. వెంటనే ఒక బీసీని, ఒక ఎస్సీని, ఒక ఎస్టీని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. అలాగే కాంగ్రెస్ చెప్పుకుంటున్న తెలంగాణ రోల్ మోడల్ కులగణన వివరాలను వెంటనే బహిర్గతం చేయాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్నట్టు.. కాంట్రాక్టులలో 42% రిజర్వేషన్ కల్పించాలి. బీసీలకు, ఈబీసీలకు కూడా 100% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి. లేకుంటే గ్రామాల్లో, మండలాల్లో, ప్రతి మున్సిపాలిటీలో, ప్రతి డివిజన్‌లో, ప్రతి వార్డులో రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి కలిపి బీసీ, ఓబీసీ ద్రోహుల అవార్డు ఖచ్చితంగా ఇస్తారు ప్రజలు. ఇప్పటికైనా మీరు 42% రిజర్వేషన్‌ను ఇతర వర్గాలకు, ఇతర మతస్తులకు కాకుండా బీసీలకే ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు వెంటనే వెళ్లాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నాగుపామును నోటితో కొరికి చంపిన ఏడాది వయస్సున బాలుడు

పాట్నా జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ఏడాది వయస్సున బాలుడి చేతికి నాగుపాము చుట్టుకున్నది. ఈ నేపథ్యంలో నోటితో కొరికి ఆ పామును చంపాడు. ఆ తర్వాత అస్వస్థతకు గురైన ఆ బాలుడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బీహార్‌లోని పశ్చిమ చంపారన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బెట్టియా పరిధిలోని గ్రామానికి చెందిన ఒక మహిళ ఇంటి సమీపంలో కట్టెలు సేకరిస్తున్నది. ఆమె ఏడాది కుమారుడు గోవింద ఇంటి వద్ద ఆడుకుంటున్నాడు.

# బాధితులకు న్యాయం చేకూరేలా చూడాలి : ఎస్పీ రోహిత్ రాజు

రామవరం, జూలై 26 : వివిధ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరేలా సిబ్బంది విధులు నిర్వర్తించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను గమనించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. అలాగే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

# మౌంట్‌ల్బ్రస్ శిఖరాన్ని అధిరోహించనున్న తండ్రి కొడుకులు.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కరీంనగర్, జులై 26: యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్‌ల్బ్రస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు అధిరోహించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో సే నో టూ డ్రగ్స్? (ఫ్లెక్సీ)బ్యానర్‌ను కలెక్టర్ శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామగిరి మండల సెంటనరీ కాలనీ చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి లెంకల వివేకానందరెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి కలిసి ఈనెల 28న యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్‌ల్బ్రస్ పర్వతారోహణకు బయల్దేరుతారని తెలిపారు.

# కేసీఆర్,కేటీఆర్ ఇంకా తెలంగాణ ప్రజలను మోసం చేయాలి అని చూస్తున్నారు

## -సిఎం రమేష్ కేటీఆర్,కేసీఆర్ బిఆర్ఎస్ చరిత్ర చెప్పడం ఇందుకు నిదర్శనం
## -టిపిసిసి జనరల్ సెక్రటరీ గజ్జెల కాంతం

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేసిఆర్,కేటీఆర్ ఇంకా తెలంగాణ ప్రజలను మోసం చేయాలి అని చూస్తున్నారని టిపిసిసి జనరల్ సెక్రటరీ గజ్జెల కాంతం విమర్శించారు. ఇందుకు నిదర్శనం కొద్దిసేపటి క్రితమే సిఎం రమేష్ కేటీఆర్,కేసీఆర్ బిఆర్ఎస్ చరిత్ర చెప్పడం జరిగిందన్నారు. శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కంచె గచ్చిబౌలి భూములను టెండర్ పిలిచి సిఎం రమేష్ కు ఇచ్చారు అని ఆరోపణలు చేశాడు కేటీఆర్అస్సలు ఆ ఆరోపణలకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని స్పష్టం చేశాడు సిఎం రమేష్ భూమి వాల్యూ బట్టి బ్యాంకులు లోన్లు ఇస్తారుఆ మాత్రం ఇంకిత జ్ఞానం లేదా కేటీఆర్ కి 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా వుందో అలానే వుంటుంది అనుకుంటున్నారు. కేటీఆర్ సి ఎం రమేష్ ఇంటికి వెళ్లి మా పై కేసులు నమోదు కాకుండా చూస్తే బిఆర్ఎస్ బీజేపీలో విలీనం చేస్తాం అన్న విషయం కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేసారు. కేంద్ర హోంమంత్రి తో మాట్లాడండి అన్నది నిజం కాదా కేటీఆర్ చెప్పాలితప్పులే చేయనప్పుడు మీరు ఎందుకు వెళ్లి బిజెపి వాళ్ళని ఎందుకు బతిమిలాడారు...ఎందుకు మీకు అంతా భయంకేసిఆర్,కేటీఆర్ మిమ్ములను ఎవరు కాపాడలేరు....ఆ బ్రహ్మ దేవుడు కూడా కాపాడాలేరు మీరు చేసిన అక్రమాలు అన్ని బయట పెడుతారు అని బిజెపి దగ్గరికి వెళ్లి బతిమిలాడుతున్నారు,కాంగ్రెస్ పై,ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేసి పబ్బం గడపాలి అనుకుంటున్నారు2012 లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి 3 గంటలు మాట్లాడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు..తెలంగాణ సోనియా గాంధీ ఇవ్వదు....మనం పొత్తు పెట్టుకొని రెండున్నర ఏళ్లు రెండున్నర ఏళ్లు నేను పాలించుకుందాం అన్నది వాస్తవం కాదా?ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణ స్వీకారం వెళ్ళింది వాస్తవం కాదా!కేసిఆర్ మీ ఇంటికి జగన్ వచ్చింది వాస్తవం కాదా?జగన్ నీళ్లు ఎత్తుకొని పోతుంటే నోరు మూసుకొని ఉన్నావ్ ఇది వాస్తవం కాదారామోజీ రావు ను బ్లాక్ మెయిల్ చేసి భూములపై కన్నేసి డబ్బు తీసుకున్న విషయం వాస్తవం కాదాఆంధ్ర పెట్టుబడి దారులతో బిజినెస్ చేసింది నిజం కాదా!...వాళ్లను బ్లాక్ మెయిల్ చేసింది నిజం కాదాకౌశిక్ రెడ్డి కేటీఆర్ పాలేరుతెలంగాణ ఉద్యమ కారులపై దాడులను చేసిన వాళ్ళని పార్టీలో చేర్చుకొని ....మానుకోటలో ఉద్యమ కారులను చంపేందుకు కుట్ర చేశాడు కౌశిక్ రెడ్డి. కౌశిక్ రెడ్డి ఓ థర్డ్ క్లాస్‌ఓడు హుజూరాబాద్ లో గెలవటానికి ప్రజలను చనిపోతాం అని బ్లాక్ మెయిల్ చేసిన వాడు కౌశిక్ రెడ్డిదమ్మున్నోడివి ఐతే ఎన్నికల్లో గెలవాలి కానీ బిడ్డ,భార్య,నేను నచిపోతా అని గెలవటం ఏంటిముఖ్యమంత్రి పై చేసిన ఆరోపణలకు కేటీఆర్,కౌశిక్ రెడ్డికి దమ్ముంటే ఆధారాలు చూపెట్టాలని గజ్జెల కాంతం డిమాన్ చేసారు. నేను కేటీఆర్ ఏం చేశాడో ఆధారాలు చూపిస్తా కేటీఆర్ కుటుంభంతో సహా వెళ్ళిపోతాడా?మా ముఖ్యమంత్రి పై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపెడితే మేము రాజీనామా చేపించడానికి సిద్ధంఆధారాలు లేకపోతే హుజూరాబాద్,హైదరాబాద్ లో తిరుగనివ్వం అసత్య ఆరోపణలు చేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరిఉంచారు. కేటీఆర్ ఏ హోటల్ లో ఏ రూం లో ఎవరితో ఉన్నాడో నేను ఆధారాలు చూపిస్తా తప్పు ఐతే నన్ను జైలుకు పంపండి మీడియా సమక్షంలో చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు

# షెడ్యూల్ ప్రకారం తెలుగు ఛాంబర్ ఎన్నికలు నిర్వహించాలి

## -తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రొడ్యూసర్స్ సెక్టార్ మాజీ అధ్యక్షుడు డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ డిమాండ్



హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);షెడ్యూల్ ప్రకారం తెలుగు ఛాంబర్ ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే పోరాటం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు నిర్మాతలు. హైదరాబాద్ తెలుగు ఫిలింఛాంబర్ కార్యాలయంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రొడ్యూసర్స్ సెక్టార్ మాజీ అధ్యక్షుడు డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ప్రొడ్యూసర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు కె ఎస్ రామారావు, అశోక్ కుమార్, బసిరెడ్డి, డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, మోహన్ గౌడ్, విజయేందర్ రెడ్డి, వర్చువల్ గా నిర్మాత సి.కల్యాణ్ తదితర నిర్మాతలతో పాటు 150 మందికి పైగా నిర్మాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత కేఎస్ రామారావు మాట్లాడు తూ "తెలుగు ఫిలించాంబర్ కు 50 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. ఇలాంటి గొప్ప అసోసియేషన్ ను క్రమశిక్షణ ప్రకారం కొనసాగేలా చేయాలని కోరుతున్నా. ఇప్పుడున్న అధ్యక్షులు భరత్ భూషణ్, ఇతర సభ్యులకు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నా"అని అన్నారు. నిర్మాత సి. కల్యాణ్ మాట్లాడుతూ "తెలుగు ఫిలిం ఛాంబర్ ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహించాలి. ఈ అసోసియేషన్‌ను ఒక పద్ధతిలోఇంతకాలం కొనసాగిస్తూ వచ్చాం. ఇప్పుడు కొందరు స్వార్థంతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నెల 30న జరిగే ఈసీ మీటింగ్ తీసుకెళ్లి తిరుపతి లో పెడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తాం. న్యాయపరంగా పోరాటం చేస్తాం"అని తెలిపారు. నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ "తెలుగు ఫిలింఛాంబర్ లో ఇండస్ట్రీలోని ప్రతి స్టార్ హీరోకు, ప్రొడ్యూసర్స్ కు సభ్యత్వం ఉంది. ఈ ఛాంబర్ కు ఎంతో చరిత్ర ఉంది. అలాంటి తెలుగు ఫిలింఛాంబర్ లో నిరంకుశంగా మేమే కమిటీలో కొనసాగుతాం అనేది తప్పు. తెలుగు ఫిలింఛాంబర్ ఎన్నికల విషయంలో సీఎం రేవంత్‌ని కలవబోతున్నాం. అలాగే మన ఎంపీలతో పార్లమెంట్‌లోనూ ఈ విషయాన్ని లేవదీస్తాం"అని తెలియజేశారు.

# గెలుపు-ఓటములు రాజకీయాల్లో సాధారణం




## -నాకు రాజకీయ భిక్ష పెట్టింది పాలమూరు జిల్లా
## - పాలమూరు జిల్లా మేధావులు, ప్రజల పట్ల నేను ఎప్పటికీ రుణపడి ఉంటా
## -బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు

మహబూబ్ నగర్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); గెలుపు–ఓటములు రాజకీయాల్లో సాధారణం నాకు రాజకీయ భిక్ష పెట్టింది పాలమూరు జిల్లా పాలమూరు జిల్లా మేధావులు, ప్రజల పట్ల నేను ఎప్పటికీ రుణపడి ఉంటాబిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నన్ను మొట్టమొదటిసారిగా గెలిపించారు. రెండోసారి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందాను. గెలుపు–ఓటములు రాజకీయాల్లో సాధారణం. కానీ గెలిచిన తర్వాత ప్రజలకు అందుబా టులో ఉండటం ముఖ్య మన్నారు. నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు తరచూ వచ్చేవాడిని. ఇక్కడి ప్రజలు, కార్యకర్తలతో నాకు మంచి అనుబంధం ఉంది. మహబూబ్ నగర్ జిల్లా అంటేనే వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండేది. ఈ రోజు నా పర్యటనలో వర్షంతో భగవంతుడు ఆశీర్వదించడం ఆనందంగా ఉంది. మహబూబ్ నగర్ జిల్లాను వలసల జిల్లా అంటుండేవారు. కేసీఆర్ ప్రభుత్వం వలసలు తగ్గేలా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పింది, కాంగ్రెస్ కూడా వలసలు నివారిస్తామన్నది. కానీ ఇప్పటికీ పాలమూరు నుంచి బాంబేకు వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలోని నెట్టెంపాడు, జూరాల ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తిచేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత. కానీ 19 నెలలు గడిచినా, ఆయన ఇక్కడి సమస్యలపై మాట్లాడడం లేదు. రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీకి వెళ్తున్నారు. ఆస్కార్ అవార్డుకా లేదా భాస్కార్ అవార్డుకో దేనికోసం వెళ్తున్నారో కాని అది ఆయన ఇష్టం. కాని ప్రజల సమస్యలు పట్టించు కోవాలన్నారు..తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. కానీ వారి సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. కాంగ్రెస్ చేసిన కుల గణన ప్రకారం బీసీలు 46 శాతం ఉన్నారని చెప్పారు. కానీ అందులో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటున్నారు. అందులో కూడా 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు కలిపి బీసీలకు కేవలం 36 శాతమే ఇచ్చే కుట్రచేస్తోంది. ఇది బీసీలను దగా చేసినట్లే. బిజెపి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తాం. బీసీలకు న్యాయం చేస్తాం. 1947 నుండి ఇప్పటివరకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కానీ, తెలంగాణలో కానీ, కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా నియమించలేదు. మోదీ కన్వర్టెడ్ బీసీ అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు.. కానీ మత మార్పిడులు ఉండొచ్చు, కుల మార్పిడులు ఉండవని ఆయన తెలుసుకోవాలి. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ చెప్పలేదేమో. అసలు రాహుల్ గాంధీకి తన కులమేంటో తెలియదేమో..!బిజెపి బీసీ వర్గానికి చెందిన నాయకుడిని ప్రధానమంత్రిగా చేసింది. మోదీ మంత్రివర్గంలో 27 మంది బీసీలు ఉన్నారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్‌లో కేవలం ఇద్దరు బీసీలకే చోటు ఇచ్చింది. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన పార్టీ బిజెపి. కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణనను పారదర్శకంగా చేయనుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలా బూటకపు గణన కాదు. కర్ణాటకలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరైన విధంగా చేయలేదని ఆ పార్టీయే ఒప్పుకుంది. అందుకే రీసర్వే చేయమంది. తెలంగాణలోని గురుకులాల్లో చదువుతున్న బడుగు, బలహీన వర్గాల పిల్లలు అనేక కారణాలతో ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొంత మంది అనారోగ్యానికి గురవుతున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాలమూరు విశ్వవిద్యాలయానికి కేంద్రం రూ. 100 కోట్లు ఇచ్చింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఏమిచ్చింది ప్రొఫెసర్లకు జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదు. మహిళలకు మరుగుదొడ్లు లేవు. మెస్‌లలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, విశ్వవిద్యాలయాలు, గురుకులాల్లో పిల్లలకు మౌలిక వసతులు కల్పించాలి. వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలి. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడంపై శ్రద్ధ పెడుతున్నారు. మహబూబ్ నగర్ తన పుట్టిన స్థలమని చెబుతున్నారు. కాని ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇకపై ఈ మహబూబ్ నగర్ గడ్డ.. బిజెపి అడ్డాగా మారుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి భారీ మెజారిటీతో గెలుస్తుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 5 జడ్పీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుం టుంది. తెలంగాణలో యువత, మహి ళలు బిజెపిని ఆదరిస్తున్నారు. చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది బిజెపి. రానున్న కాలంలో బీసీలకు, యువతకు, మహిళలకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తాం. రాష్ట్రంలో రాజకీయ చరిత్రను మార్చాల్సిన సమయం వచ్చింది. బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బిజెపికి అవకాశం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. బిజెపి కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, రహదారులు, ఇతర అభివృద్ధి పనుల గురించి ఇంటింటికీ, ప్రజల వద్దకు వెళ్లి వివరించాలి. మనమందరం కష్టపడితే 2028 ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం. బిజెపిలో క్రమశిక్షణ ముఖ్యమైన విషయం. పార్టీ తల్లిలాంటిదిగా భావించాలి. పార్టీకి ద్రోహం చేస్తే చర్యలు తప్పవు. క్రమశిక్షణతో, ఐక్యతతో నడుచుకోవాలి. బిజెపిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.

# సబ్సిడీ యూరియాను వ్యవసాయేతర పనులకు వాడితే క్రిమినల్ చర్యలు : నల్లగొండ కలెక్టర్, ఎస్పీ




నల్గొండ, జులై 26:సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడితే క్రిమినల్ కేసులునమోదు చేస్తామని నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. శనివారం చిట్యాల మండలంలోని రహదారిపై వెలిమినేడు వద్ద ఉన్న యాడ్ బ్లూ, డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ డీఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలన్నారు. ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని, ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, చిట్యాల తాసీల్దార్ కృష్ణ, ఏఓ గిరిబాబు పాల్గొన్నారు.

